ఆర్థిక సాయం అందజేత

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న ఎం.సుధాకర్ గత ఫిబ్రవరిలో హార్ట్ అటాక్‌తో మృతి చెందాడు. అతడి కుటుంబానికి చేయూతనందించాలనే ఉద్దేశంతో ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు, నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు, రూ 2,25,000 బుధవారం ఓయూ ఏసీపీ జగన్ చేతుల మీదుగా హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేశారు.

యువతి అదృశ్యం



అడ్డగుట్ట: హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ షాహీద్ పాషా వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లాలోని పెబ్బేర్ గ్రామానికి చెందిన పి.సుష్మా(25) పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతోంది. రెండు నెలల క్రితం నగరానికి వచ్చి తార్నాక విజయపురి కాలనీలోని లిఖిత రెడ్డి హాస్టల్‌లో ఉంటుంది. గత నెల 30న హాస్టల్ నుంచి బయటకు వెళ్లిన సుష్మా రాత్రైనా రాలేదు. ఈ నెల 2న నగరానికి వచ్చిన సుష్మా తల్లిదండ్రులు విజయపురి కాలనీలోని హాస్టల్‌కు వెళ్లి చూడగా అక్కడ లేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సెల్‌ఫోన్ స్నాచింగ్

అమీర్‌పేట: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి చేతిలో నుంచి సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయిన ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన బాసిద్ అలీ బల్కంపేట పెట్రోల్ బంక్ వద్దనున్న ఓ బుక్ బైండింగ్ షాపులో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి పని ముగించుకుని నడుచుకుంటూ వెళ్తుండగా ఆటోలో వచ్చిన ఓ అగంతకుడు చేతిలోని ఫోన్‌ను లాక్కుని పారిపోయాడు. ఆ ఆటోలో ఐదారు మంది ఉన్నారని అందులో ఓ మహిళ కూడా ఉన్నట్లు బాధితుడు పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఐక్యత చాటే గొప్ప పండుగ రంజాన్

సికింద్రాబాద్: ఆకలి విలువ తెలియజేసి మనుషుల్లో ఐక్యతను చాటి చెప్పేదే రంజాన్ పండుగ అని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ (ఎంయూ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంయూఎస్ కేఎస్ఎన్ రెడ్డి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శంకర్‌రావు అధ్యక్షత వహించగా పలువురు యూనియన్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రవీందర్, ఖాజాబాబ, నర్సింహారెడ్డి, చిలుకు స్వామి, రామ్మోహన్, సలీం, ఖాదర్, జాహింగీర్, పాషా, అక్బర్ పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్



రసూల్‌పురా: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని రసూల్‌పురా గన్‌బజార్‌లో అజర్‌భాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదా కేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాసదీక్ష ఉన్న వారికి స్వీట్లు తినిపించి విరమింపజేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, జబ్బార్, కరీం, నాగరాజు, హేమంత్, శ్రీను రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తాం



సికింద్రాబాద్: మాలలతో కుమ్మక్కై మాదిగలను రాజకీయంగా అణచివేస్తున్న రేవంత్ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ అన్నారు. పార్లమెంట్ సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని సీతాఫల్‌మండిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డప్పు మల్లికార్జున్ మాట్లాడుతూ.. మాదిగల ప్రోద్బలంతోనే రాజకీయంగా ఎదిగి ప్రగల్భాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు మాదిగ జాతిని అణచివేయడం ఎంతవరకు సబబు అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ భూస్థాపితం చేశామని, కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సాయి, దేవేందర్, మహేష్, మధు, ప్రవీణ్, నితీష్, వంశి, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలను అడ్డుకుంటాం

ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ పార్టీపై మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఎఫ్) నేతలు మండిపడ్డారు. బుధవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమశేఖర్, కొమ్ము శేఖర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలను సీఎం రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాజుమాదిగ, నరసయ్యమాదిగ, శ్రీనివాస్‌మాదిగ, రఘువరన్‌మాదిగ, వంశీరాజుమాదిగ, ప్రవీణ్‌మాదిగ పాల్గొన్నారు.

వేరే వ్యక్తితో పెళ్లి ఇష్టం లేక యువతి ఆత్మహత్య

అమీర్‌పేట: వేరే వ్యక్తిని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఆర్‌నగర్ ఎస్సై శ్రావణ్ కుమార్ వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ ఛాతీ ఆసుపత్రిలో కేర్‌టేకర్‌గా పనిచేసే హెగిడే దుర్గ భవాని 15 ఏళ్ల క్రితం భర్తతో విడిపోయి ఇద్దరు కూతుళ్లతో కలిసి బీకేగూడ ఎస్ఆర్‌నగర్‌లో ఉంటోంది. పెద్ద కూతురైన నందిని ఎస్ఆర్‌నగర్‌లోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతూ ఓ యువకుడిని ప్రేమిస్తుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు ఓ సంబంధం రావడంతో పెళ్లి చేయాలని నిర్ణయించారు. ఈ విషయంలో తల్లి కూతుళ్ల మధ్య గొడవ జరిగింది. మంగళవారం మధ్యాహ్నం తల్లి డ్యూటీకి వెళ్లింది. కూతురికి ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో ఇంటికి వచ్చి చూడ పక్కనే ఉండే వారికి చూడాలని చెప్పింది. వారు వచ్చి తలుపులు తెరిచేందుకు ప్రయత్నించగా గడియ వేసి ఉంది. ఇంటికి వచ్చిన తల్లి తలుపులు విరగొట్టి వెళ్లి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.